ప్రజాశక్తి

శనివారం 3 జనవరి 2026 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



సిఐటియు జాతీయ మహాసభల కోసం

విశాఖకు తరలిన కార్మికులు



ప్రజాశక్తి-సత్తెనపల్లి, తుళ్లూరు

విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభలకు గుంటూరు, పల్నాడు జిల్లాల నుండి కార్మికులు తరలివెళ్లారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నుండి కార్మికులతో శుక్రవారం రాత్రి బయలుదేరిన బస్సును రైతు సంఘం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య జెండాను ఊపి ప్రారంభించగా రాజధాని ప్రాంతం తుళ్లూరులో బస్సును సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చలమయ్య, లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మికుల హక్కులపై దాడి తీవ్రమైందన్నారు. స్వాతంత్ర్య పోరాట కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తోందని, కార్మికులకు ఉరితాళ్లు లాంటి లేబర్ కోడ్‌లను తెలిచ్చిందని విమర్శించారు. యజమానులకు కార్మికులను బానిసలుగా మార్చే వీటికి వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ విధానాలను అనుసరించడం ద్వారా పరిశ్రమలు మూతపడి నిరుద్యోగ సమస్యను తీవ్రతరం చేస్తోందని అన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు పరిస్థితులు మరింత దిగజారాయని అన్నారు. బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలతో దేశ సంపద మొత్తం అదాని, అంబానీ లాంటి కొద్ది మంది వ్యక్తులు వద్దకు పోగుపడుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభల్లో వ్యతిరేకంగా దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై చర్చించి పోరాట కార్యచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. ఆదివారం విశాఖలో జరిగే కార్మిక ర్యాలీ, బహిరంగ సభకు కార్మిక, కర్షక ఉద్యోగ ఉపాధ్యాయ, శ్రామిక ప్రజానీకమంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సత్తెనపల్లిలో నాయకులు జి.రజిని, డి.విమల, జి.ఎలిసెమ్మ, శాంతామణి, టి.హనుమంతరావు, పి.మహేష్, జి.రవిబాబు, ఎఎల్ ప్రసన్న, అహల్య, జయలక్ష్మి, ఎల్.ప్రసన్న తుళ్లూరులో ఎం.భాగ్యరాజు, ఎం.రవి, జె.నవీన్ ప్రకాష్, బి.ముత్యాలరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలకు ఎసరు?

జిల్లాలో కొనసాగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే - సమగ్ర కుటుంబ వివరాల సేకరణ లక్ష్యం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జరుగుతోంది. ఈ సర్వే ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితిగతులను పరిశీలించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగా సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష జరగనున్నట్టు తెలిసింది. జిల్లాలోని 568 సచివాలయాల్లో ఈ సర్వే ఈనెల 23 నుంచి ప్రారంభం కాగా వచ్చేనెల 12 వరకు కొనసాగనుంది. ఇంటింటికీ సచివాలయం సిబ్బంది వెళ్లి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సమగ్రంగా కుటుంబ వివరాలను నమోదు చేయాలి. కుటుంబ పెద్ద నుంచి వివరాలు నమోదు చేస్తారు. ఇంటిలో అత్యధిక విద్యాధికుల వివరాలనూ ఈ సర్వేలో పొందుపర్చాలి. ఈ వివరాలను భవిష్యత్తులో ప్రతి శాఖా ఉపయోగించేలా సర్వేను రూపొందించారు. మొత్తం 3500 మంది సచివాలయ సిబ్బంది సర్వేలో పాల్గొంటున్నారు.

జిల్లాలో 7,49,707 కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకు 14 వేల ఇళ్లలోనే సర్వే జరిగింది. సచివాలయ ఉద్యోగులతో పాటు ఒక ప్రైవేటు



ఏజెన్సీ సిబ్బంది కూడా సర్వే వివరాల నమోదులో పాల్గొంటున్నారు. కుటుంబ సభ్యులు ఆదాయం, జీవన విధానం, పిల్లల చదువులు, ఉద్యోగాలు, తల్లిదండ్రుల ఆదాయం, ఇంటిలో ఉన్న వసతులు, ఎలక్ట్రానిక్ పరికాలు, ఇతర గృహోపకరణాలు, భూముల వివరాలు, ఇంటి స్థలాల వివరాలు నమోదు చేయాలి. ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, స్థానికంగా ఎన్నేళ్ల నుండి నివాసం ఉంటున్నారు? గతంలో ఎక్కడ నివాసం ఉన్నారు? తదితర వివరాలు కూడా నమోదు చేస్తారు. మండల స్థాయిలో ఎంపిడిఒలు, పట్టణాల్లో మునిసిపల్ కమిషనర్లు సర్వేను పర్యవేక్షిస్తారు. ప్రజల సాంఘిక, ఆర్థిక పరిస్థితులను అధ్యయనానికి ఈ సర్వే వివరాలను పొందుపరుస్తున్నారు.

ఈ సర్వేల్లో వచ్చిన వివరాల ఆధారంగా సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సదుపాయాలకు అనుసంధానం చేస్తారని తెలుస్తోంది. తద్వారా ప్రభుత్వం గ్రామాల్లో కుటుంబ ఆదాయం రూ.లక్ష, పట్టణాల్లో రూ.లక్షా 20 వేలకు మించి ఆదాయం ఉన్నట్టు నిర్ధారణ చేయడానికి సర్వే చేస్తున్నారని చర్చ నడుస్తోంది. దీంతో కొంతమంది సర్వేలో పూర్తి స్థాయిలో వివరాలు చెప్పలేకపోతున్నారు. ఆధార్ అనుసంధానం ద్వారా కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆదాయ వివరాలు, వ్యవసాయ భూములు, వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇంటి అద్దెల ద్వారా వస్తున్నా ఆదాయం వివరాలు కూడా ఈ సర్వేల్లో వెల్లడికానున్నాయి. ప్రతి వ్యక్తికి వృత్తి ఉద్యోగాల్లో వస్తున్న ఆదాయ వివరాలు కూడా నమోదు ద్వారా సమగ్రంగా కుటుంబ ఆదాయం మొత్తం నమోదైతే బియ్యం కార్డుల తొలగింపునకు ఈ సర్వే దోహదపడుతుందని ప్రచారమవుతోంది. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని సర్వే వివరాలకు సంబంధించి ఇప్పటికే ఉన్న డేటాకు ఆర్‌టిజిఎస్ డేటాను అనుసంధానం చేసి సంక్షేమ పథకాల అమలు, ఇతర సదుపాయాలపై సమీక్షిస్తారని తెలుస్తోంది.



ఏర్పాట్లపై గజల్ శ్రీనివాస్‌తో చర్చిస్తున్న పోలీసు అధికారులు

తెలుగు మహాసభలకు భారీ భద్రత

విఐపిల రాక నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులో జరిగే ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనేందుకు మారిషన్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ రానున్న నేపథ్యంలో జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి బొమ్మిడాల నగర్, శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీలో శని, ఆది, సోమవారాల్లో 'ఆంధ్ర సారస్వత పరిషత్తు' ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు-2026 నిర్వహించనున్నారు. సభల నిర్వహణ అధ్యక్షులుగా ప్రముఖ గజల్ కళాకారుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ వ్యవహరించనున్నారు. సభలకు మారిషన్ దేశాధ్యక్షులైన ధరమ్ బీర్ గోకుల్, ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు, సిఎం చంద్రబాబు హాజరుకానున్నారు. ధరమ్ బీర్ గోకుల్ 3వ తేదీ సాయంత్రం గుంటూరులోని ఐటిసి వెల్కమ్ హోటల్‌కు వచ్చి అక్కడ నుండి ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరై, తర్వాత మంగళగిరిలోని శ్రీలక్ష్మి నరసింహా స్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. ఈ అన్ని ప్రాంతాల్లో భద్రతా

▶ 2లో

40,799 మంది పిల్లలకు ఆరోగ్య సమస్యలు

2,39,407 మందిరి పరీక్షలు : పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె)లో భాగంగా పల్నాడు జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లోని 2,39,407 మంది పిల్లలకు ఎఎన్‌ఎం, సిహెచ్‌ఓల ద్వారా వైద్య పరీక్షలు చేసి 40,799 మంది ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు గుర్తించామని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డిఎంహెచ్‌ఒ) డాక్టర్ బి.రవి తెలిపారు. ఈ మేరకు నరసరావుపేటలోని తన కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకర్లకు వివరాలు వెల్లడించారు. జిల్లాలోని 2031 అంగన్వాడి కేంద్రాల్లో 1,60,235 మంది పిల్లలున్నారని, వీరిలో 1,36,251 మందికి పరీక్షలు నిర్వహించగా 21,790 మందికి ఆరోగ్య సమస్యలున్నట్లు తేలిందని, 1583 పాఠశాలల్లో 1-10 తరగతులు చదువుతున్న 1,72,305 మంది పిల్లల్లో 1,03,156 మందికి ఆరోగ్య పరీక్షలు చేయగా 19,009 మందికి ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. వీరి వివరాలను వారి పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

▶ 2లో

దేశ వ్యాప్తంగా భూ రికార్డుల డిజిటలైజేషన్

కేంద్రం ప్రోత్సాహకాలను ఇస్తోంది - పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశ వ్యాప్తంగా భూమి రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ కొనసాగుతోందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రోత్సహకాలు ఇస్తోందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. గుంటూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ మినీహాల్‌లో శుక్రవారం నిర్వహించిన పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులుతో కలిసి కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. పట్టాదారులకు పాస్‌పుస్తకాలివ్వడం దశాబ్దాలుగా

▶ 2లో



మహిళా రైతులకు పట్టాదారుపాస్‌పుస్తకం అందిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే బి. రామాంజనేయులు

వాహనాల తాకిడిపై ఘర్షణ

ప్రజాశక్తి - క్రోసూరు

రెండు వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో మొదలైన వాగ్వాదం కొడవలితో ఘర్షణ వరకూ దారితీసింది. నాలుగురోడ్ల సెంటర్లో జరిగిన ఘటనపై స్థానికుల వివరాల ప్రకారం.. క్రోసూరుకు చెందిన బైక్ మెకానిక్ షేక్ ఖయ్యూం ద్విచక్ర వాహనంపై అమరావతి రోడ్డు వైపుగా వెళ్తున్నాడు. ఇదే సమయంలో అనంతవరం గ్రామానికి చెందిన దేవరాజు అనే వ్యక్తి ఆటోతో ఎదురుగా వస్తున్నాడు. ఈ రెండు వాహనాలు ఒకదానికొకటి తగలడంతో వాదోపవాదాలు జరిగాయి. కొద్ది సేపటికి ఖయ్యూం తన స్నేహితులతో కలిసి వచ్చి సెంటర్‌లో నిల్చున్న ఆటో డ్రైవర్ దేవరాజుపై మళ్లీ వాగ్వాదానికి దిగాడు. దీంతో ఆటోలో ఉన్న కొడవలితో ఖయ్యూంను దేవరాజు కొట్టడంతో తీవ్రగాయాలపాలైన ఖయ్యూంను స్థానికులు సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రొంపిచర్లలో రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల బొడ్రాయి సెంటర్లో గల టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం పడాల కృష్ణారెడ్డి, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ సభ్యులు పడాల జగన్మోహన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్,శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అంధత్వం నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. శిబిరంలో పిల్లలకు, పెద్దలకు, వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని, శిబిరానికి వచ్చే వారు తమ వెంట రేషన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డులతో రావాలని సూచించారు.

తెలుగు మహాసభలకు భారీ భద్రత

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లను జిల్లా ఎస్పి వకుల్ జిందాల్, ఇంటెలిజెన్స్ ఎస్పి ఆరిఫ్ హఫీజ్, జిల్లా అదనపు ఎస్పిలు రవికుమార్, హనుమంతు, ఇతర పోలీస్ అధికారులు శుక్రవారం పరిశీలించి గజల్ శ్రీనివాస్‌తో చర్చించారు. శ్రీ సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీలో మహాసభల వేదికను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాతో కలిసి పరిశీలించారు. వేదికకు సమీపంలో నిర్మిస్తున్న హెలిపాడ్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగిన ప్రణాళికతో వాహనాలను మళ్లించాలని, అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. పరిశీలనలో డీఎస్పీలు మురళీకృష్ణ, భానోదయ, శ్రీనివాసులు, అబ్దుల్ అజీజ్, సిఐ ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై సౌపాడులో శిక్షణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



రబీలో అనుసరించాల్సిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై నియోజకవర్గంలోని వట్టి చెరుకూరు మండలం సౌపాడులో శుక్రవారం అవగాహన కల్పించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి మాట్లాడుతూ జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకంలో సౌపాడు ఎంపికైందని చెప్పారు. రబీలో రెండు లేదా మూడు పద్ధతులు పాటించి వచ్చేటువంటి ఖరీఫ్ సీజన్ నుంచి పూర్తి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని, తద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించాలని చెప్పారు. కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం తయారీ, వినియోగంపై వివరించారు. అనంతరం ఆర్‌డిఎస్ కిట్లను, హాజరైన రైతులకు సర్టిఫికెట్లను అందించారు. మండల వ్యవసాయాధికారి సునీత, గ్రామ వ్యవసాయ సహాయకులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది నాగరాజ, శశికాంత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది త్రిపూర్ణ గోపి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం



ప్రజాశక్తి - క్రోసూరు

ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ లారీ ఢీకొట్టడంతో మహిళ మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన క్రోసూరులోని అందుకూరు రోడ్డు వద్ద శుక్రవారం జరిగింది. అచ్చంపేట మండలం ఓర్వకల్లు గ్రామానికి చెందిన తోట కుమారి (45), గంగయ్య దంపతులు బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేసి తిరిగి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అందుకూరు రోడ్డు వద్ద ఎదురుగా వచ్చిన టిప్పర్ లారీ ఢీకొట్టింది. కుమారి అక్కడికక్కడే మృతిచెందగా గంగయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. మృతురాలికి ఇద్దరు పిల్లలున్నారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వాహనాన్ని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలో వాటిల్లిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన యడ్లపాడులోని జగనన్న కాలనీకి చెందిన షేక్ ఖాజావలి యడ్లపాడులోని బేకరీ నుండి స్వీట్లు కొనుగోలు చేసి, తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా హెచ్‌పి గ్యాస్ గోడౌన్ సమీపంలో జగ్గాపురం గ్రామం వైపు నుండి వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. షేక్ ఖాజావలి రోడ్డుపై పడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. ఇది తెలిసిన అతని భార్య నాగూర్ బి వెంటనే సంఘటనా స్థలికి చేరుకొని ఖాజావలిని స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఖాజావలి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.





ఇదిలా ఉండగా..నాదెండ్ల మండలం గణపవరానికి చెందిన తలపాల కిరణ్ మరో నలుగురు స్నేహితులు కలిసి గురువారం రాత్రి 8.30కు కారులో వెళ్తుండగా తిమ్మాపురం పరిధిలో వాహనం అదుపుతప్పి హైవేకు చెందిన సర్వీసు రోడ్డు వైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం సర్వీస్ రోడ్డులోకి దూసుకెళ్లి బోల్తాపడింది. కిరణ్‌బాబు తలకు తీవ్ర గాయాలవగా హాస్పిటల్‌కు తరలిస్తుండగా మృతి చెందాడు. గాయపడిన మిగతా వారిని గుంటూరు ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

దేశ వ్యాప్తంగా భూ రికార్డుల డిజిటలైజేషన్

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న కార్యక్రమమని, తాజాగా కేంద్రం తెచ్చిన సంస్కరణల్లో భాగంగానే కొత్తగా భూముల రికార్డుల డిజిటలైజేషన్ చేసి పాస్‌పుస్తకం ఇవ్వనున్నట్లు చెప్పారు. రికార్డులు మార్పిడి లేకుండా పక్కాగా డిజిటలైజేషన్ చేయడం ద్వారా శాశ్వత ప్రాతిపదికన ఉండేలా మార్పులు జరుగుతున్నాయన్నారు. గతంలో పాస్‌పుస్తకాలపై వ్యక్తుల బొమ్మల కోసం రూ.700 కోట్ల ప్రజాధనం ఖర్చు చేశారని, అదే నిధులతో అభివృద్ధి పనులు చేయొచ్చని అన్నారు. భూరికార్డుల శాఖ తన పరిధిలో ఉండటంతో, భూమి సర్వే-రీసర్వే ప్రక్రియలో ఆధునిక సాంకేతికతను విస్తృతంగా ఉపయోగిస్తున్నామని, డ్రోన్లు, రోవర్స్ ద్వారా అత్యంత కచ్చితంగా భూ హద్దులు నిర్ణయించి రెండు నుంచి మూడు సెంటీమీటర్ల కంటే ఎక్కువ వ్యత్యాసాలు రాకుండా కొలతలు నమోదు చేస్తున్నామని వివరించారు. దేశవ్యాప్తంగా భూ రికార్డులను డిజిటలైజ్ చేసి, కేంద్ర ప్రభుత్వ రిపాజిటరీలో భద్రపరచే విధానాన్ని అమలు చేస్తున్నామని, సంస్కరణల అమలులో ఎపి ముందజలో ఉన్న కారణంగా కేంద్రం నుంచి రూ.490 కోట్ల ప్రోత్సాహకం కింద వచ్చిందని వివరించారు. పట్టణాల్లో పైలట్ ప్రోగ్రామ్‌గా భూ సర్వేలు జరుగుతున్నాయని, గుంటూరు, మంగళగిరి నగరాలు ఇందులో భాగమని, దీని ద్వారా రాష్ట్రానికి మరిన్ని రూ.వందల కోట్ల నిధులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం భూ రికార్డులకు సంబంధించిన ఫిర్యాదులు అత్యధికంగా ఉన్నాయని, వీటిని శాశ్వతంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. జిల్లాలో ఇప్పటికే 30 గ్రామాల్లో ఈ కార్యక్రమం పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లోనూ మూడు నుంచి నాలుగు నెలల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ సెటిల్‌మెంట్ కూర్మనాథ్, జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ్, డీఆర్ఓ షేక్ ఖజావలి, ఆర్డీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

40,799 మంది పిల్లలకు ఆరోగ్య సమస్యలు

(మొదటి పేజీ తరువాయి)

వైద్యాధికారులకు అందజేశామని, వారు పరీక్షించి మొత్తంగా 40,799 మందికి వివిధ రకాల ఆరోగ్య సమస్యలు (4డిలు) ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. వీరందరికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా బాలల స్వత్వర చికిత్స కేంద్రం ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. నరసరావుపేట పాత గవర్నమెంట్ హాస్పిటల్‌లోని మొదటి అంతస్తులో జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం ఏర్పాటు చేశామని, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 19 ఏళ్ల వారి వరకు పుట్టుకతో వచ్చే లోపాలు, బాల్యంలో వ్యాధులు, పోషకాహార లోపం, ఎదుగుదల లోపం ఉన్నవారికి ఉచితంగా ఆరోగ్య సేవలు అందించడంతోపాటు అవసరమైన వారికీ ఆపరేషన్లు చేస్తారని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు గుండె, గ్రహణమొర్రి, కంటి, ఇతర ఆపరేషన్లు 10కి పైగా విజయవంతంగా నిర్వహించినట్లు డిఎంహెచ్ఓ తెలిపారు.

మహిళోద్ధరణకు సావిత్రిబాయి పూలే మహోన్నత కృషి



ప్రజాశక్తి-సత్తెనపల్లి

మహిళోద్ధరణకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతామణి అన్నారు. శుక్రవారం స్థానిక పుతుంబాక భవన్ ఆవరణలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని అధ్యక్షత వహించారు. శాంతామణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన బాల్యంలో చదువుకోకపోయినప్పటికీ వివాహానంతరం ఆమె భర్త జ్యోతిరావు పూలే చొరవతో చదువుకున్నారని అన్నారు. ఆనాటి సమాజంలో మహిళలు చదువుకోకూడదని మహిళలు అన్ని రంగాల్లో అణచివేయబడుతున్న నేపథ్యంలో ఆ దురాచారాలన్నింటిని పటాపంచలు చేస్తూ మహిళలకు చదువు నేర్పిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆనాటి నుంచి మహిళలు క్రమక్రమంగా చదువుకోవటంవలనే ఈనాడు మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో పోటీ పడుతున్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తూ, ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తున్న ప్రస్తుత పరిస్థితులలో మహిళలు అణచి వేయబడుతున్నారని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలోనూ వెనకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో కేంద్రంలో అధికారులు ఉన్న బిజెపి అనుసరిస్తున్న మహిళ వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు డి.విమల, జి.ఎలిసెమ్మ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, టి.హనుమంతరావు, సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎఎల్ ప్రసన్న, అహల్య, జయలక్ష్మి, ఎల్.ప్రసన్న పాల్గొన్నారు.

అంతర్ జిల్లా వాహన చోరుడు అరెస్టు

- 16 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు

- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి హనుమంతరావు

ప్రజాశక్తి - వినుకొండ

అంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగను వినుకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్లో నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు మీడియా సమావేశంలో వివరాలు తెలిపారు. బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామానికి చెందిన వడితే సత్తార్ నాయక్ మోటార్ సైకిళ్ల దొంగను స్థానిక వెల్లటూరు రోడ్డులో వినుకొండ పట్టణ సిఐ బి, ప్రభాకర్, ఏ.బాలకృష్ణ వాహనాల తనిఖీలు చేస్తుండగా దొంగని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు. వెల్లటూరు నుండి వినకొండ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న సత్తార్ నాయక్‌ను బండి ఆపి తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ వివరాలు లేకపోవడంతో దింగిలించిన మోటార్ సైకిల్‌గా గుర్తించడం జరిగింది. దీనిపై సత్తార్ నాయక్‌ను పోలీసులు విచారించగా తాను 9వ తరగతి చదువుతున్నారని, చదువు మానివేసి పరదాలు కుట్టుకునే పనికి వెళ్లేవాడినని, 10 ఏళ్ల తర్వాత శాంతి బాయ్ అనే ఆమెతో ప్రేమ వివాహం జరిగిందని, ఇద్దరు సంతానం కలరని, గత 5 ఏళ్లుగా పరదాల వ్యాపారం మానేసి ఆటో నడుపుతూ జీవించేవాడని వివరించారు. దుర్వ్యసనాలకు బానిసైన సత్తార్ నాయక్ విలాసాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించేందుకు



మోటార్ సైకిళ్ల దొంగతనం చేసేవాడని తెలిపారు. ఇలా వినుకొండ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నాగార్జునసాగర్, మార్కాపురం, మంగళగిరి, ఏరియాల్లో దొంగతనం చేసిన బైకులను తర్వాత అమ్ముకునేందుకు వెల్లటూరు గ్రామ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద దాచినట్లు, తాను వేసుకు వచ్చిన బైక్ కూడా అలా దొంగతనం చేసినదేనని చెప్పడంతో అరెస్టు చేసి, 8 లక్షలు విలువ గల 16 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ హనుమంతరావు తెలిపారు. వీటిలో 6 బైకులకు వివరాలు లేవని, 10 బైకులకు సంబంధించిన పూర్తి వివరాలను వారు వెల్లడించారు.

ఉండవల్లిలో 20 వాహనాలు ధ్వంసం





ప్రజాశక్తి- తాడేపల్లి

రాజధాని ముఖద్వారమైన ఉండవల్లిలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత అమరారెడ్డి నగర్, రెడ్ల బజార్, చెరువు తదితర మూడు ప్రాంతాల్లో 20 ద్విచక్ర వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. బైకులకున్న సీట్లను ఇరగకొట్టారు. ముఖ్యమంత్రి నివాసం ఉంటున్న ఇంటికి కూతవేటు దూరంలో ఈ ఘటన జరగడంతో స్థానికంగా కలకలం రేగింది. ఇది కొంత మంది నూతన సంవత్సరం సందర్భం గా మద్యం సేవించి ఆకతాయితనంగా ఈ పని చేశారా..? లేక దొంగతనానికి ప్రయత్నించారా అనేది తేలాల్సి ఉంది. ఇది తెలిసిన వాళ్లే, కావాలని చేసినట్టుగా స్థానికులు భావిస్తున్నారు. శుక్రవారం ఉదయం తాడేపల్లి సిఐ, ఎస్సై కాజావలి ఆ ప్రాంతాన్ని చేరుకొని విచారించారు. సిసి ఫుటేజ్ ఆధారంగా త్వరలోనే నిందితుల అరెస్ట్ చేస్తామని పోలీసులు చెప్పారు. పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మూడు ప్రాంతాల్లో మూడు సీసీ ఫుటేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎవరి ఇంటి ముందు వారు సిసి ఫుటేజీ ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని సూచించారు.

మద్యం తాగుతూ యువకుడు మృతి



ప్రజాశక్తి - తాడికొండ

మద్యం దుకాణంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని పొన్నెకల్లు గ్రామం ఎకె వైన్స్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం పొన్నికల్లు గ్రామానికి చెందిన దారా జగదీష్ (36) సెంట్రింగ్ పని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం ఏ కే వైన్స్‌లో మద్యం కొనుగోలు చేసి పక్కనే ఉన్న పర్మిట్‌లో మద్యం సేవిస్తూ హఠాత్తుగా కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేపట్టారు. బాగా ఉన్న వ్యక్తి మృతి చెందడంతో గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేసున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మద్యం సీసాను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని జిజిహెచ్‌కు తరలించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మ తుని భార్య ఫిర్యాదు మేరకు



పెంపుడు కుక్కను కాపాడబోయి..

నీటమునిగి బధిరుడు మృతి

ప్రజాశక్తి - అమరావతి

పెంపుడు కుక్కను కాపాడబోయి బధిరుడు నీటమునిగి మృతి చెందిన ఘటన అమరావతి మండలం వైకుంతపురంలో చోటు చేసుకుంది. మృతుని కటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వైకుంతపురంనకు చెందిన నడూరి జానకి రామయ్య కుమారడు నండూరి దేవా (15) తల్లితో కలసి బట్టలు ఉతుక్కోడానికి కృష్ణానది వద్దకు వెళ్లాడు. ఈక్రమంలో పెంపుడు కుక్క కూడా వారితో వెళ్లింది. నదిలో దిగిన కుక్క మునిగిపోవడంతో రక్షంచడానికి దేవా ప్రయత్నించాడు. ఈ క్రమంలో పుట్టు మూగ, చెముడు కలిగిన దేవా ప్రమాదాన్ని గమనించుకోలేక నీట మునిగి పోయాడు. గమనించి స్థానికులు దేవాను బయటకు తీశారు. అప్పటికే దేవా మృతి చెందినట్లు తెలిపారు.

నోటీసు
మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో నరసరావుపేట
ఐ.పి నెం: 24/2025

బిట్వీన్:
ముజావర్ అబ్దుల్ సత్తార్ ...పిటిషనర్
మరియు
1) పఠాన్ ఖాసీం మరియు 18 మంది ఇతరులు ...రెస్పాండెంట్లు

To,
1) పఠాన్ ఖాసీం, 2) యామగిరి సయ్యద్ ఖాసిం
3) యామగిరి జునుబి, 4) బిజ్జి చాంద్ బీ,
5) షేక్. హలీమా, 6) కరాలపాటి గౌస్ లా,
7) వందనపు రమేష్, 8) బండ కరిముల్లా,
9) ఉప్పుతోళ్ల చంద్ర, 10) కొండా మౌలాలి,
11) షేక్.గాలిబీ, 12) శ్రీను (లారీ ఓనరు)
13) గుత్తికొండ అలీ, 14) ఉప్పుతోళ్ల మంగ,
15) ఐసర్ షోరూమ్ పిడుగురాళ్ల,
16) పఠాన్ గౌస్ బాషా,
17) ముజావర్ మాబు సుభాని,
18) రామన వెంకట రెడ్డి,
19) తిరుపతి వెంకటేశ్వరమ్మ

పై దివాలా పిటిషన్లో పిటిషనర్ ముజావర్ అబ్దుల్ సత్తార్ S/o అబ్దుల్ రహీం, గుండ్లపల్లి గ్రామం, రెస్పాండెంట్లు R1 నుండి R4, మరియు R6 నుండి R14 మరియు R17 నుండి R19 గుండ్లపల్లి గ్రామస్తులు. R5 గుత్తికొండ గ్రామస్తులు, R15 పిడుగురాళ్ల, R 16 సంగం జాగర్లమూడి, వాస్తవ్యులు అయి ఉన్నారు. సదురు పై దివాలా పిటిషన్‌లో ఇతరులకు ఎవరికైనా అభ్యంతర ములు ఉన్న ఎడల ది. 9-01-2026న ఉదయం 10:30 నిమిషాలకు హాజరై తమ అభ్యంతరములు తెలియజేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. లేని ఎడల తమ పరోక్షముగా తీర్మానం చేయుదురని ఇందు మూలంగా తెలియజేయ డమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా ది. 09-01-2026 **ఇట్లు.**

మారేళ్ల వెంకటరెడ్డి,
న్యాయవాది, నరసరావుపేట.
సెల్ నెం: 9908037966

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 6వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.1307/2024

బిట్వీన్:
కొమ్ము ఇస్రాకమ్మ ...వాది
మరియు
రాయపాటి నాగభూషణం వగైరాలు ...ప్రతివాదులు

టు,
3వ ప్రతివాది: ఆలా నాగపద్మ, భర్త.ఉల్లం శేషయ్య, నివాసం:డోర్ నెం.4-119/ఎఫ్, అనసూయాంబ కాలనీ, సెయింట్ జోసెఫ్ కాలేజీ హాస్టల్ ప్రక్కన, నల్లపాడు, గుంటూరు.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.29-01-2026నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో సదరు దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది.29-01-2026

ఆర్.బి.రామశాస్త్రి,
యమ్.అనిల్ కుమార్,
వాది తరపు అడ్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా,
సెల్.9393007735

Notice
IN THE COURT OF THE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: CHILAKALURIPET
OS No.208/2025& I.A.No.1090/2025, I.A.No.1091/2025&I.A.No.1092/2025

Between:
HDFC Bank Ltd., a banking company Incorporated and Registered under the Companies Act, 1956 with its Regd. Office at HDFC Bank House, Senapathi Bapath Marg, Lower parel (West) Mumbai 400013. & Another ...Plaintiffs(Petitioners)
And
Sri Radha Krishna Cold Storage Rep. by its Managing Partner NallamekalaSubba Rao & Others ..... Defendants (Respondents)

D-3(R-3): Mahadev Chilies Exporters Rep by its Prop.NallamekalaAnkaBabu,S/o. Subba Rao, Door No. 237/B, Near ANC Yard, GT Road, Guntur. AP 522503.

D-4(R-4): SS Exim Rep by its Proprietor Nallamekala Akhil Kumar, S/o.Subba Rao, Door No. 788, Agathavarapupadu, Reddypalem, Guntur Mandal, Near Peddagudi Centre, Guntur - 522509.

పై నెంబరు దావా ఓ.యస్.నెం.208/2025లో 3&4 ప్రతివాదులు మరియు ఐ.ఎ.నెం.1090/2025, 1091/2025 & 1092/2025 ఇన్ ఓ.యస్.నెం. 208/2025 పిటీషనులో 3&4 రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు/నోటీసులు పంపించినను ముట్టనందున మీకు సమన్లు/నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.19-01-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ॥గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:19-01-2026

చింతలపాటి వేంకట రామయ్య,
వాదులు (పిటీషనర్లు) తరపు అడ్వకేట్,
2/10 బ్రాడీపేట, గుంటూరు.

GENERAL NOTICE
IN THE COURT OF THE HO'BLE XIII ADDL.DIST AND SESSIONS JUDGE: NARSARAOPET
G.W.O.P.NO:86/2025

BETWEEN;
Ganesuni Manasa, w/o late Popuri Uday kiran, Rep.by G.P.A holder/father in law. Popuri Hanumantha rao S/o Venkate swarlu, aged about 64 years, r/o d-no:10-136/4, Boddurayi center, Dinthenapadu (v). Yadlapadu (m). Palnadu dist. A.P. ....PETITIONER
VS
NIL .... RESPONDENTS

పై నెంబర్ ఓ.పిలోని పిటీషనర్ తమ మైనర్ కుమార్తె అయిన పోపూరి జ్ఞేయ ఆస్తిని అమ్ముటకు పర్మిషన్ కోరుతూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్ పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న తెలుపుకోవలసినదిగా కోరుచూ శ్రీ కోర్టు వారు జెనరల్ నోటీసు నిమిత్తం ది: 19.01.2026 కి వాయిదా వేశారు కావున ఆక్షేపణలు ఉన్నవారు వాయిదా రోజున ఉ. గం. 10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోవాల్సినదిగా లేని ఎడల వారి పరోక్షమును తీర్మానించగలరు.

SCHEDULE: Narsaraopet regd. Dist. Chilakaluripet sub. dist. Nadendla(m). Ganapavaram gram panchayat and Sy.No.453-3 an extent of Ac. 0.45 cents or 2178 sq. yards of vacant land bounded by East: land belongs to Inturi Kohini, South: land belongs to M. Subbayamma, West: land belongs to Popuri Hanumantha rao, North: land belongs to Ganga Srinivasa Rao, in between these boundaries an extent of Ac. 0.45 cents or equilent to 2178 sq. yards, Ganapavaram khata no.2018 of vacant land with all easement rights.

S. DEEPAK CHOWDARY
S.AJITH KUMAR
ADVOCATES, GUNTUR.
CELL NO.9581234340

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE(SENIOR DIVISION) AT: BAPATLA
E.A.no: 120/2025 in, E.A.no. 182/2024 in, E.A.no: 233/2004 in, E.P. no: 9/1997 in O.S.no: 34/1990.

Between
1)Vummineni Ranga Rao (Died).
2)Vummineni krishna kumari, W/o Late Ranga Rao. R/o H.no: 3-29-39/6B, 4th Line Srinilayam, Krishna Nagar. Guntur, Guntur District.
3)Vummineni Naga Sujitha, D/o Late Ranga Rao G. P. A. Rep-by her mother Vummineni Krishna Kumari W/o late Ranga Rao, R/o H.No. 3-29-39/6B,4th Line, Srinilayam, krishna Nagar, Guntur, Guntur District.
4)Vummineni Siri D/o late Ranga Rao, G.P.A. Rep-by her mother Vummineni krishna Kumari W/o late Ranga Rao,R/o H.no:3-29-39/6B, 4th Line. Srinilayam, Krishna Nagar. Guntur, Guntur District ....Petitioner.. D/Hrs.
V/s
1)Nagalla Srinivasa Rao (Died).
2)Nagalla Sri Latha, W/o late Bhanu Prasad, R/o munipalle Ponnur mandal, Guntur District.
3)Nagalla murali, S/o late Srinivasa Rao R/o muni palle, Ponnur mandal, Guntur District.
4)Kodali Padmaja, D/o, late Srinivasa Rao, R/o munipalle, Ponnur mandal, Guntur District.
5)Malladi Sushmaja. D/o, late Srinivasa Rao, munipalle, Ponnur mandal, Guntur District ..... Respondents/J.Drs

ఈ నంబరు అమలులో Solo D.H.R. అయిన వుమ్మినేని రంగారావు గారు ది:2-11-2023న మరణించియున్నారు. J.D.R. తాలూకు వారసులను E.A.No:182/2024 పిటీషన్‌లో చేర్చుమని E.A.No:120/2025 L.R.పిటీషన్ దాఖలు చేసుకొనియున్నారు. E.A.No: 120/2025 పిటీషన్ లో రెస్పాండెంట్స్ R2,R4,and R5 లకు నోటీసు నిమిత్తం శ్రీకోర్టు వారుది:20-1-2026నకు వాయిదా వేసియున్నారు. మీరు వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మిమ్ములను exparty చేసి పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 20-1-2026

ఇట్లు
పిటీషనర్స్ తరపు అడ్వకేట్
D. BHASKAR RAO,
ADVOCATE, BAPATLA.
Cel:9441129989.

Notice
IN THE COURT OF THE XII ADDL.DIST.JUDGE:: GUNTUR
A.S.No.51/2021

Between:
Yerram Vijaya Bhaskara Reddy& Others .... Appellants
And
Yerram Venkata Reddy (Died) & Others ..... Respondents

To,
R-4: Patibanda Srinivasa Rao,S/o. Late Bhujanga Rao , Door No. 7-17-82, Srinagar, 4th Lane, Guntur Town, Guntur

పై నెంబరు అప్పీలు దావాలో 4వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.03-02-2026 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ॥గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:03-02-2026

చింతలపాటి వేంకట రామయ్య,
అప్పీలెంట్లు తరపు అడ్వకేట్,
2/10 బ్రాడీపేట, గుంటూరు

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.108/2025 ఇన్ ఐ.ఎ.నెం.80/2025

బిట్వీన్ :
పటేల్లా వెంకట నాగేశ్వరరావు (Pathella Venkata Nageswara Rao) ...వాది(పిటీషనరు)
మరియు
గోగన జవహర్ బాబు వగైరాలు ...ప్రతివాదులు(రెస్పాండెంట్లు)

టు,
D-1(R-1):గోగన జవహర్ బాబు, తండ్రి. సూర్యనారాయణ, పోస్టల్ కాలనీ, 3వలైను, గుంటూరు.

పై నెంబరు దావా ఓ.యస్ నెం.108/2025లో మరియు ఐ.ఎ.నెం.36/2025 ఇన్ ఓ.యస్.నెం.108 /2025 పిటీషనులో 1వ ప్రతివాది(రెస్పాండెంటు) అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు /నోటీసులు పంపించి నను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు /నోటీసులు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది. 10-02-2026 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్ష మందు విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది. 10-02-2026

కె.ఎ.విల్సన్,
వాది(పిటీషనరు) తరపు అడ్వకేట్,
2/3 బ్రాడీపేట, గుంటూరు

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.36/2025 ఇన్ ఓ.యస్.నెం.13/2025

బిట్వీన్ :
పటేల్లా వెంకట నాగేశ్వరరావు (Pathella Venkata Nageswara Rao) ...పిటీషనరు/వాది
మరియు
గోగన జవహర్ బాబు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
R-1/D-1: గోగన జవహర్ బాబు, తండ్రి. సూర్యనారాయణ, పోస్టల్ కాలనీ 3వలైను, గుంటూరు.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.36/2025 పిటీషనులో 1వ రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించి నను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది. 10-02-2026 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది. 10-02-2026

కె.ఎ.విల్సన్,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
2/3 బ్రాడీపేట, గుంటూరు



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రజాశక్తి రూపొందించిన 2026 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం తన నివాసంలో ఆవిష్కరించారు. పాఠకులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వాస్తవాలను ప్రతిబింబించే, కష్టజీవుల పక్షాన నిలిచే ప్రజాశక్తి దినపత్రిక మరింత అభ్యున్నతి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - విజయపురిసౌత్

1981లో ప్రారంభమై 44 ఏళ్లుగా ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ పాఠకుల ఆదరణతో ప్రజల కోసం పాటుపడుతోందని మాజీ జెడ్‌పిటిసి శేరెడ్డి గోపిరెడ్డి అన్నారు. విజయపురిసౌత్‌లోని మాత సరోవర్ రిసార్ట్స్‌లో ప్రజాశక్తి 2026 క్యాలెండర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. తాళ్లపల్లి సర్పంచ్ దేరంగుల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదాన్ని నిజం చేస్తూ వాస్తవాలను ప్రచురించే నైజం ప్రజాశక్తికే ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డి.హనుమంతరావు, ప్రజాశక్తి పల్నాడు ఇన్‌ఛార్జి ఎన్.కృష్ణ, విలేకర్ ఉప్పు ప్రసాద్ పాల్గొన్నారు.



26 నుంచి రెండు తెలుగురాష్ట్రాల స్థాయిలో ఎడ్ల పందేలు

ప్రజాశక్తి - రెంటచింతల

కానుకమాత తిరునాళ్లను పురస్కరించుకుని ఈనెల 26 నుంచి స్థానిక సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రెండు తెలుగురాష్ట్రాల స్థాయిలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు రైతు నాయకులు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. 8 విభాగాల్లో పోటీలు 8 రోజులపాటు ఉంటాయని, రూ.26.50 లక్షలు విలువ చేసే 72 రకాల బహుమతులిస్తామని తెలిపారు. ఈ సారి కూడా 82 జతల ఎడ్లు వచ్చే అవకాశం ఉన్నందున ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 9908939746, 8179246355, 9030648435, 9966354605 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైఎల్.మర్రెడ్డి, వై.జోజిరెడ్డి, జి.సుమంత్‌రెడ్డి, బి.రామకృష్ణ, ఎం.శౌర్రెడ్డి, కె.జోసెఫ్‌రెడ్డి, వి.కోటిరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలు పంపిణీ



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రికార్డులు ట్యాంపరింగ్ చేయకుండా బార్ కోడింగ్, ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని రెంటపాళ్లలో 530 మంది రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించగా ఎమ్మెల్యేతోపాటు టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జాన్‌సైదా హాజరయ్యారు. యార్డు మాజీ చైర్మన్ ఎం.రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి నేతలు రెవెన్యూ రికార్డులను ట్యాంపరింగ్ చేసి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించారని, వీటి ద్వారా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ఎగవేశారని విమర్శించారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. జగన్ ఇప్పటికీ అరాచకాలను ప్రోత్సహిస్తున్నారని, ఆయన పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల మిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా సత్తెనపల్లి పట్టణంలోని 30వ వార్డు నిర్మల నగర్ మసీదు వద్ద విద్యార్థులకు పుస్తకాలు దుప్పట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆర్డీవో జి.రమణకాంతరెడ్డి, యార్డు చైర్పన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, టిడిపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరావు, నకరికల్లు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చన్నుమల్లు మోహన్‌బాబు, జనసేన నాయకులు రామసైదులు, కట్టికోట శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యెలినేడి రామస్వామి పాల్గొన్నారు.



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో పాస్‌పుస్తకాలను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ జి.కోటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అందరి ఆస్తుల హక్కులు తనవేనని భావించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా పాట్టదారు పాసు పుస్తకాలపై, పొలం సరిహద్దు రాళ్లపై జగన్మోహన్ రెడ్డి బొమ్మ కోసం రూ.700 కోట్ల ప్రజా ధనం ఖర్చు చేశారని విమర్శించారు. రైతుల సొంత భూముల పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో వద్దని కోరిన రైతుల కోరిక మేరకు రాజ ముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాలివ్వగా పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కల్చరల్ డైరెక్టర్ బి.విశ్వేశ్వరరావు, నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పుస్తకాల్లో తప్పులపై ఎమ్మెల్యే పుల్లారావుకు వివరిస్తున్న అప్పాపురం గ్రామ రైతులు

పాస్‌పుస్తకాల్లో తప్పులు, కొలతల్లో వ్యత్యాసాలపై రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి - నాదెండ్ల

సర్వే నంబర్లు తప్పుగా నమోదుచేశారని, విస్తీర్ణం తగ్గిందని మండలంలోని అప్పాపురం రైతులు ఆగ్రహానికి గురయ్యారు. మండలంలోని గొట్టిపాడు, ఉన్నవ, అప్పాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే పుల్లారావు శుక్రవారం పర్యటించి ప్రజాదర్బార్‌లో భాగంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అప్పాపురం గ్రామంలో రైతులు పాస్‌పుస్తకాల్లో తప్పులపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్లు తప్పుగా వేశారని, భూముల విస్తీర్ణం తగ్గిందని చెప్పారు. తనకు అరెకరం తగ్గినట్లు ఓ రైతు వాపోయాడు. దీంతో అధికారులపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. తప్పులను వీలైనంత త్వరగా సరిచేసి ఇవ్వాలని, మరోసారి పొరపాటు జరిగితే సహించబోమని తహశీల్దార్ కుటుంబరావును ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.సత్యనారాయణ, ఎన్.సదాశివరావు పాల్గొన్నారు.

తైక్వాండోలో బంగారు, కాంశ్య పతకాలను సాధించిన ఎస్ఎస్ఎన్ విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తైక్వాండో 2వ ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ కప్ -2025లో నరసరావుపేటలోని సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల (ఎస్ఎస్ఎన్) విద్యార్థులు బంగారు, కాంస్య పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ శుక్రవారం తెలిపారు. గత డిసెంబర్ 27, 28 తేదీల్లో తెనాలిలోని శ్రీ లక్ష్మీ నరసింహ సోమయాజి వైశ్య వ్యాయమ మందిర్‌లో జరిగిన 2వ ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ కప్-2025 పోటీల్లో 68 కేజీల వెయిట్ కేటగిరి క్యోరుగి ఈవెంట్ లో తమ కళాశాల విద్యార్థి ఎం.శివసాయి శ్రీకర్ బంగారు పతకం సాధించగా, 63 కేజీల వెయిట్ కేటగిరి క్యోరుగి ఈవెంట్‌లో బి. తేజ నాయక్ కాంశ్య పతకం సాధించినట్లు వివరించారు. వీరిని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, జాయింట్ సెక్రెటరీ పూటుకూరి వెంకట అప్పారావు, పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాససాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూదనరావు, అధ్యాపకులు అభినందించారు.



ఎం.శివ సాయి శ్రీకర్, బి.తేజ నాయక్

విద్యా పరిమళాలతోనే పల్నాడులో శాంతి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.8 లక్షల నగదు ప్రోత్సాహకాలు పంపిణీ
- ప్రజాదర్బార్‌లో ప్రజల నుండి అర్జీల స్వీకరణ



నగదు ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఇతర నాయకులు

విద్యా పరిమళాలు వెదజల్లినప్పుడే పల్నాడులో ఫ్యాక్షన్ అంతరించి, శాంతిని నెలకొల్పబడుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 580కు పైగా మార్కులు సాధించిన 12 మందికి ఒక్కొక్కరికి రూ. 50 వేలు, స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన పావని చంద్రిక, స్టేట్ రెండో ర్యాంకు సాధించిన కావ్యశ్రీకి రూ.లక్ష చొప్పున మొత్తం రూ.8 లక్షల నగదు ప్రోత్సాహకాలను టిడిపి కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యకు దూరమైన ప్రాంతాల్లో ఫ్యాక్షన్, నక్సలిజం ప్రబలుతోందని, విద్యతోనే యువతను వాటి భారీ నుంచి బయటపడేయొచ్చని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థి ఉన్నత చదువులకు ప్రోత్సాహకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. 8,9 వ తరగతుల్లో మెరిట్ కనబరుస్తున్న విద్యార్థులకు సైతం నగదు పురస్కారాలను అందించి, ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, నియోజకవర్గ పరిధిలోని ఎంఇఒలు ఎ.సురేష్, షేక్ ఖాసిం, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించకుంటే చర్యలు

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక నెహ్రూనగర్‌లోని టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ ద్వారా ప్రజల నుండి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. భూ సమస్యలు, పట్టాదారు పాసు పుస్తకాలు, నూతన పింఛన్లకు సంబంధించి దాదాపు 30 అర్జీలను ప్రజలిచ్చారు. ఎమ్మెల్యే వీటిని పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశించారు. గత ప్రజాదర్బార్‌లో ప్రజలు అందించిన అర్జీలు పరిష్కారం పైనా ఎమ్మెల్యే వివరాలు అడిగారు. అనంతరం 49 మందికి రూ. 64 లక్షల 11 వేలు సిఎం సహాయనిధి చెక్కులను అందించారు. తహశీల్దార్ కిరణ్‌కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు కె.దుర్గారావు పాల్గొన్నారు.

పారిశ్రామిక కారిడార్ పేరిట వక్ఫ్‌భూములు సేకరించడం తగదు

ప్రజాశక్తి - తెనాలి

పారిశ్రామిక కారిడార్ పేరిట వక్ఫ్ భూములను సేకరించడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ సంజన సింహాను కలిసి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరి రూరల్ మండలం చినకాకాని రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 201 ఏ నుండి 204 డి వరకు 71 ఎకరాల 57 సెంట్లు వక్ఫ్ భూమిని గత 70 సంవత్సరాలుగా సుమారు వందమంది పేద రైతులు సాగు చేసుకుంటున్నారన్నారు. వారికి నష్టం జరిగే విధంగా, అలాగే ముస్లిముల ప్రయోజనాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ భూమిని పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడానికి నోటిఫికేషన్ విడుదల చేయడం సరైనది కాదన్నారు. అలాగే ముస్లిం సమాజ అభివృద్ధికి, సంస్థల అభివృద్ధికి కేటాయించబడిన భూములను పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే ఎత్తుగడగా ఆరోపించారు. ఈ భూమిలో పేద రైతులు అనేక కష్టాలకు ఓర్చి సొంత ఖర్చులతో బోర్లు వేసుకొని, సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసుకొని పంటలు పండిస్తున్నారని దీనిలో పసుపు, ఉల్లి, మొక్కజొన్న, మల్లెపూలు లాంటి వాణిజ్య పంటలు పండించుకుంటున్నారని, వారి నుంచి భూమిని లాగేసుకోవడం సరైంది కాదని తెలిపారు. అలాగే ప్రభుత్వం గనుక భూమిని సమీకరించాలనుకుంటే మంగళగిరి నియోజకవర్గంలో అనేకమంది పేద ముస్లిం ప్రజలు ఇల్లు లేక అల్లాడుతున్నారని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి తప్ప పారిశ్రామికవేత్తల కోసం కాదన్నారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని స్పష్టం చేసినట్లు అప్పారావు వెల్లడించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మంగళగిరి రూరల్ మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, నాయకులు గండికోట బాబు వరప్రసాద్ ,కాజ శివశంకరరావు, తెనాలి మండల రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబి రెడ్డి , దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు ఈమని అప్పారావు తదితరులు

నేడు వడ్డమానులో సిఆర్‌డిఎ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని వడ్డమానులో శనివారం సిఆర్‌డిఎ కాంపిటెంట్ అథారిటీ కార్యాలయంను ప్రారంభించనున్నారు. ఈ నెల 7 వ తేదీ నుంచి మలివిడత భూ సమీకరణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన పిన్నక తిరుపతిరావు ఇంటిలో ఒక పోర్షన్‌లో కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు కార్యాలయం ప్రారంభిస్తారని తెలిసింది. మండలంలో మలి విడత భూసమీకరణ అమలు చేయనున్న గ్రామాలలో మూడు గ్రామాలలో వడ్డమాను గ్రామం ఒకటి. మిగిలిన పెదపరిమి, హరిశ్చంద్రపురం లోనూ కార్యాలయాలు ప్రారంభించే అవకాశం ఉంది.



నేరస్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న తహశీల్దార్, సిఐ

తప్పు చేస్తే కఠిన శిక్షలు తప్పవు

ప్రజాశక్తి–తెనాలిరూరల్

ప్రజల ధన, మాన ప్రాణాలు రక్షించడమే తమ కర్తవ్యమని తెనాలి తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం మూడవ పట్టణ సిఐ సాంబశివరావు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో 30 మంది నేరస్తులను బైండోవర్ చేశారు. నేరచరిత్రను వదిలి సమాజంతో ఐకమత్యంగా మెలగాలని తహశీల్దార్ సూచించారు. చదువుకునే వయసులో నేరాలకు పాల్పడడం నేరమని, దురలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని తహశీల్దార్ సూచించారు. ఉన్నత విద్యనభ్యసించి నేరాలకు పాల్పడుతున్న యువకులు తెనాలిలో ఉన్నారన్నారు. తన వద్దకు వచ్చిన నేరస్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. తెనాలి నాలుగు స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకూ 671 మంది నేరస్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఐదు కేసుల్లో నిందితులైనవారికి జైలు తప్పదన్నారు. దురలవాట్లకు లోనై నేరాలకు పాల్పడితే సహించేది లేదని మూడవ పట్టణ సిఐ సాంబశివరావు హెచ్చరించారు. గ్రూపు తగాదాల్లో పాల్గొనకూడదని నేరస్తులకు హెచ్చరించారు. శాంతి భద్రతలు రీత్యా మూడవ పట్టణ పరిధిలో భద్రత కట్టుదిట్టం చేస్తున్నామన్నారు.



ఎం.బుక్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

తాడేపల్లి ఎం బుక్ కార్మికులకు నైట్ డ్యూటీ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరసన దీక్ష శుక్రవారం నాటికి 15 రోజు జరిగింది. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ ఎం బుక్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి వెంకటేశ్వర్లు, కార్మికులు ఎంబి జయమ్మ, పార్వతి, రజిని, శివమ్మ, ఆనంద్, సాంబయ్య, జ్యోతి, నాగేంద్రం పాల్గొన్నారు.

నక్ష పైలెట్ ప్రాజెక్టుపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - మంగళగిరి

నక్ష పైలట్ ప్రాజెక్ట్ పై మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కార్పొరేషన్ కమిషనర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తుల వివాదాలకు అవకాశం ఉండబోదని, భూ రికార్డుల డిజిటలైజేషన్‌తో పక్కాగా ప్రజలకు వారి వారి ఆస్తుల మీద హక్కు దక్కుతుందన్నారు. నక్ష సర్వేతో ఇక మీదట భూమి రికార్డులు పారదర్శకంగా అందరికీ అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ముందుగా ప్రభుత్వ భూముల సర్వే చేపట్టడం జరిగిందన్నారు. నగర ప్రజలు నక్ష సర్వేపై అపోహలు పెట్టుకోవద్దని, మీ ఆస్తులను పక్కాగా డిజిటలైజేషన్ చేసి పట్టాలు ఇవ్వడానికే ఈ సర్వే జరుగుతుందన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతీ భూ ఇల్లు, ఆస్తి పక్కాగా సర్వే చేస్తారని , యజమాని భూమిని అక్షాంశాలు, రేఖాంశాలు, క్యూ ఆర్ కోడ్ మరియు విశిష్ట సంఖ్యతో కూడిన ప్రాపర్టీ కార్డు జారీ చేయబడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిసిపి, ఏసీపీ, టౌన్ సర్వేయర్లు, సచివాలయ అడ్మిన్లు, విలేజ్ సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కమిషనర్ అలీం భాషా

ఫిజిక్స్‌లో విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెదనందిపాడు

శుక్రవారం స్థానిక ఎల్ ఎమ్ హెచ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీనివాస హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు "ఫిజిక్స్ కాన్సెప్ట్ అండ్ ప్రాక్టికల్ అప్లికేషన్స్ ఇన్ రియల్ వరల్డ్ " అనే అంశం మీద పెదనందిపాడు లో గెస్ట్ లెక్చర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల పాలకవర్గం సభ్యులు దాసరి శేషగిరిరావు, ముద్దన రాఘవయ్య , ముద్దన నగరాజకుమారి, ప్రిన్సిపాల్స్, కిరణ్ జోష్, శాంత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త దాసరి శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రొఫెసర్ డాక్టర్ శ్రీవాణిని ఆదర్శంగా తీసుకొని మంచి మార్కులతో పాస్ అయి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దు కోవాలని తెలియజేసినారు. ముద్దన రాఘవయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఈ సెమినార్ ద్వారా కొత్త విషయాలు, నూతన ఆవిష్కరణలు గురించి తెలుసుకొనవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా గుంటూరు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ అండ్ టెక్నోలాజీజికల్ యూనివర్సిటీ కి చెందిన ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఆళ్ల శ్రీవాణి హాజరైనారు. వారు భూగ్రహం మీద మనుషుల దైనొందిన జీవితం ఏ విధంగా ఫిజిక్స్ కాన్సెప్ట్లతో ముడిపడి ఉన్నదో వివరించారు. ఫిజిక్స్ అప్లికేషన్స్‌ను రియల్ వరల్డ్ లో ఎలా వాడుకోవచ్చు, ప్రయోజనాలు వివరించారు. స్కూల్ పాలక వర్గ సభ్యులు డాక్టర్ శ్రీవాణి ని ఘనంగా సన్మానించినారు.



ప్రిన్సిపాల్ దంపతులను సత్కరిస్తున్న పాఠశాల యాజమాన్యం

వర్సిటీలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - ఏఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ మెకానికల్ బ్లాక్ లోని టిసిఎస్ ఆన్లైన్ సెంటర్లో ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరపు సిఎస్సి , డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్ మరియు ఈసీఈ విద్యార్థిని విద్యార్థులకు విజయ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ వారు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రీ ప్లేస్మెంట్ మరియు అసెస్మెంట్ నిర్వహించారు. 150 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు . ఈ అసెస్మెంట్ లో క్వాలిఫై అయినా విద్యార్థులకు శనివారం టెక్నికల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తారని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. ఈ డ్రైవ్ నిర్వహించడానికి విజయ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సీఈఓ విజయ్ భార్గవ, బిందు హెచ్ఆర్ మేనేజర్ ,తేజస్విని టెక్నికల్ లీడ్ మరియు వారి బృందం నిర్వహించారు . ఈ డ్రైవ్ విద్యార్థినీ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ లింగరాజు అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం గోపి కృష్ణ, డాక్టర్ బి చంద్రమౌళి తెలిపారు.



395 రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 395 రోజులకు చేరుకున్నాయి .దీక్షలను బిసూర్యప్రకాష్, షైక్ సుభాని, దామవరపు నాగేశ్వరావు, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వానికి పైసా ఖర్చు లేకుండా ఈ సమస్యను పరిష్కరిస్తే కార్మికులకు, ప్రజలకు ఉపకారం చేసిన వారు అవుతారని తెలిపారు. దీక్షల్లో ఏనుగుల సాంబశివరావు, రమాదేవి, ఈ శారమ్మ, అల్లం విజయశ్రీ, కందుకూరి హగ్గయ్య, మహమ్మద్. ఇస్మాయిల్, సందం దేవరాజు పాల్గొన్నారు.

టై అండ్ డయింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత టై అండ్ డై శిక్షణ తరగతులు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం లో ప్రారంభించడం జరిగింది అని సి.ఎస్.ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి. భబిత తెలిపారు. ఈ శిక్షణలో ఇప్పటివరకు 40 మంది నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ.ఎన్.యూ ఇన్చార్జ్ రెక్టర్ ప్రొఫెసర్ ఆర్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా మధ్యతరగతి మహిళలకు ఇటువంటి ఉచిత శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మహిళలు వారి అభిరుచులకు తగినట్లుగా వస్త్రాలను డిజైన్ చేసుకోవడమే కాకుండా తోటి వారికి కూడా చేస్తూ అలాగే వ్యాపార దృక్పథంతో కూడా ఉత్పత్తి తయారు చేసి ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ శిక్షణకే పరిమితం కాకుండా అవసరమైతే వారికి మార్కెటింగ్ నైపుణ్యాలపై కూడా అవగాహన కల్పించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ వారం రోజుల్లో బాతిక్, బ్లాక్ ప్రింటింగ్, స్క్రీన్ ప్రింటింగ్, డైయింగ్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షకురాలు రమా తెలిపారు. కార్యక్రమంలో సి.ఎస్.ఆర్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. వెంకటరమణ పరిశోధకులు కిషోర్ రెడ్డి, అపర్ణ, స్ఫూర్తి ,శ్యామల తదితరులు పాల్గొన్నారు.



అవసరాలకు సరిపడా ఇసుక సరఫరా చేయాలి

కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో ప్రజలకు, భవన నిర్మాణ దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అవసరాలకు సరిపడా ఇసుక సరఫరా చేసేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా గుర్తించిన డెసిల్టింగ్ పాయింట్లు, సెమీ-మెకానైజ్డ్ ఇసుక రీచ్ లు, సాదారణ ఇసుక రీచ్‌ల ద్వారా ఇసుక ప్రజలకు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సభ్యులకు ఆదేశించారు. జిల్లాలో చట్ట విరుద్ధంగా ఎటువంటి ఇసుక తవ్వకాలు, రవాణా జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబందిత శాఖలను ఆదేశించారు. యడ్లపాడు మండలం, కొండవీడు గ్రామంలో ప్రతిపాదిత అగ్ని ఎంఎస్ ఎంఈ పార్క్ అభివఅద్ధిపై కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్రమోటర్ డాక్టర్ శాస్త్రి మాట్లాడుతూ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రాజెక్ట్ ప్రత్యేకతలు, గుంటూరులో సంస్థకు నానో టెక్నాలజీ తయారీ యూనిట్ ఇస్రో , డిఫెన్స్ వంటి సంస్థలకు సేవలు అందిస్తుందన్నారు. ప్రతిపాదిత అగ్ని ఎం ఎస్ ఎంఈ పార్క్ ద్వారా సుమారు 30 నానో ఆధారిత ఎం ఎస్ ఎంఈ యూనిట్ల ద్వారా రూ 200 కోట్ల పెట్టుబడి, 1500 మందికి ఉపాధి అవకాశాలు దక్కుతా యన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల నుండి సాధ్యత నివేదికలు, అంచనా వ్యయాలను సేకరించి తదుపరి జిల్లా పరిశ్రమల, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని షెడ్యూల్ చేయాలని జనరల్ మేనేజర్, డిఐసికి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి మురళి, డిఐసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, సాగునీటి శాఖ, ఆర్&బి శాఖ అధికారులు, ఆర్డీఓ,ఏపిఐఐసి అధికారులు, ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్షధాతు, గ్రీన్ నానోటెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బఅంద సభ్యులు ఏ.అజయ్ బాబు, ఎన్. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

రైల్వే లైన్లపై అర్వోబీ, ఆర్‌యుబి పనులను పూర్తి చేయండి

జిల్లాలో రైల్వే లైన్ల వద్ద ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు మంజూరైన 20 ఆర్వోబీ (రోడ్ ఓవర్ బ్రిడ్జి), ఆర్యూబీ (రోడ్ అండర్ బ్రిడ్జి)ల నిర్మాణాలు ప్రారంభించి, పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కఅతిక శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్.ఓ.బి, ఆర్.యు.బి నిర్మాణా లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరిస్తున్న భూమిలో ఎర్రబాలెం అమరావతి నంబూరు రైల్వే లైన్ పై నిర్మిస్తున్నఆర్.ఓ.బి, ఆర్.యు.బి లు నిర్మిస్తామన్నారు. మిగిలిన ప్రాంతాలలో రైతులకు పరిహారం అందించే ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారు లను ఆదేశించారు. నిర్మాణాలకు అన్ని అను మతులు ఉన్నపటికీ పలు చోట్ల పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదన్నారు. సమావేశంలో డి.ఆర్.ఓ మురళి, ఆర్డీవోలు మురళీకృష్ణ, రమణాకాంత రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉమ్మడి గోదావరి జిల్లా లోని రావులపాలెంలో శ్రీక అష?దేవరాయ చిత్రపటాన్ని చింపి అవమానించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని శ్రీక అష?దేవరాయ కాపు సంఘం, రాధా రంగా మిత్రమండలి నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కులాలు మతాల మధ్య గొడవలు స అష్టించి, ప్రశాంతంగా ఉన్న గోదావరి జిల్లాల్లో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటానికి జగ్గిరెడ్డి ప్రయత్నాలను చేస్తున్నారని విమర్శించారు. శ్రీకకృష్ణదేవరాయలను అవమానించిన వ్యక్తిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాపు సంఘ అధ్యక్షులు పోతుల శంకర్, ప్రధాన కార్యదర్శి మంచాల తిరుపతిరావు, యతిరాజు రామ్మోహన్ రావు, రాయల శ్రీనివాసరావు, రామిశెట్టి సుబ్బారావు, అల్లంశెట్టి మోహనరావు, అద్దేపల్లి ఆనంద్, క అష్టంశెట్టి గోవిందరావు, శ్రీకాంత్ గుప్తా, రాధా రంగ మిత్రమండలి అధ్యక్షులు పోతంశెట్టి రాము, సంక నాగరాజు తదితరులు కోరారు.

మదర్ థెరిసా సేవాసమితి నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - మాచర్ల

మదర్ థెరీసా సేవాసమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా జక్కిరెడ్డి మర్రెడ్డి, మోరా భాస్కర్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలో శుక్రవారం జరిగిన మదర్ థెరీసా సేవాసమితి విస్తృత కార్యవర్గ సమావేశం జరిగిందవి. అధ్యక్షులుగా జక్కిరెడ్డి మర్రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మోరా భాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా ముత్యాల పాపిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఫాదర్ మోపూరి రాయపరెడ్డి, ఉపాధ్యక్షులుగా దుగ్గెంపూడి శౌరి రాయపరెడ్డి, సాంస్క అతిక కార్యదర్శిగా అందుగుల చంద్రయ్య, కార్యదర్శిగా కిరీటిరెడ్డి,లీగల్ అడ్వైజర్ గా చిలమకూరి నాగిరెడ్డి, సమన్వయ కర్తలుగా ఎర్రబోతుల శ్రీనివాసరావు, జక్కిరెడ్డి చిన్నపరెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. కార్యవర్గాన్ని అభినందిస్తూ ప్రపంచ మానవాళికి మదర్ థెరీసా ఆదర్శమని తెలియజేశారు.

నేడు పలుగ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోగల మాచర్ల మండలం రాయవరం 3/11కె.వి సబ్‌స్టేషన్ లో ఆర్ డి ఎస్ ఎస్, బే ఎక్స్‌టెన్షన్ పనులు జరుగుతున్నందువలన సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి ఆత్మకూరు ఫీడర్, 11కెవి రాయవరం ఫీడర్, 11కెవి ఇండస్ట్రియల్ ఫీడర్లకు శనివారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓఎస్డి ఏ .రామయ్య శుక్రవారం తెలిపారు. కావున ఆ యొక్క ఫీడర్ల క్రింద ఉన్నటువంటి గ్రామాలైన రాయవరం, ఆత్మకూరు, కంభంపాడు మరియు ఇండస్ట్రియల్ ఫీడర్ క్రింద ఉన్నటువంటి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సంబంధించి, విద్యుత్ సంస్థకు సహకరించవలసిందిగా కోరారు.

ఉపవాస ప్రార్థనలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక గ్లోరి ఆఫ్ క్రైస్ట్ చర్చిలో 40 దినాల ఉపవాస ప్రార్థనా కూడికలను శుక్రవారం ప్రారంభించారు. డా.రెవరెండ్ దానియేలు ఆధ్వర్యంలో చర్చి వద్ద పావురాలను ఎగురవేసి అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలకు శాంతి, సమాధానం, క్షేమాన్ని మహొన్నతుడైన దేవుడు కలుగజేయాలని ప్రార్థించారు. గడిచిన 2017వ సంవత్సరం నుంచి ఈ ఉపవాస ప్రార్థన కూడికలు జరుగుతున్నట్లు తెలిపారు.ఈ ఉపవాస ప్రార్థనలు ద్వారా అందరూ దేవుని సన్నిధిలో గడిపే అవకాశం లభిస్తుందని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ మహిమా దానియేలు,పాస్టర్లు,సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

గంగవరం ఎంపీటీసీ మ అతి

ప్రజాశక్తి - గురజాల

గురజాల మండలం గంగవరం గ్రామంలో ఎంపీటీసీ గండ ఓబయ్య గారు ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు గంగారంలో గుండె నొప్పి రాగాబంధువులు గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళగా మృతి చెందినట్లు ప్రభుత్వ వైద్యులు తెలిపారు.

ఏఎంరెడ్డిలో మెషిన్ లెర్నింగ్ ఇన్ హెల్త్ కేర్ వర్క్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏఎంరెడ్డి స్మారక విద్యాసంస్థ, తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన ఐ హబ్ డేటా ఐఐటి సంయుక్తంగా 10 రోజుల పాటు జరగనున్న మెషిన్ లెర్నింగ్ ఇన్ హెల్త్ కేర్ వర్క్ షాప్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మంగళగిరి ఎయిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అలెక్స్ రోబెల్లో హాజరై మాట్లాడుతూ



మాట్లాడుతున్న డాక్టర్ అలెక్స్ రోబెల్లో

ప్రస్తుత ఆధునిక మానవ జీవితంలో మనిషి అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని, వీటిని ప్రారంభ దశలోనే అనారోగ్య కారణాలు, వ్యాధి దశను కనుగొనే నూతన పద్ధతులను 10 రోజుల వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆచార్య కె.జగన్నాథరావు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల విద్యార్థులకు ప్రత్యేకంగా నిర్వహించడం ద్వారా గిరిజన ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడంతో పాటు వైజ్ఞానిక అంశాల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఈ వర్క్ షాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల చైర్మన్ అట్లూరి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఇటువంటి జాతీయ,అంతర్జాతీయ వర్క్ షాప్‌లు సదస్సులు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ భార్గవ భూషణ్ రావు, డాక్టర్ కృష్ణారెడ్డి, అకాడమిక్ డీన్ ఏ. పావని, విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి - రెంటచింతల

క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే సమాజంలో గౌరవంగా జీవించవచ్చు. తల్లిదండ్రులను గురువులను గౌరవించాలి. సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ అని అన్నారు.మండలంలోని మంచికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాల బాలికలకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డిపర్తి



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేత గడ్డిపర్తి శ్రీనివాసరావు

శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను హెచ్ఎం సిలార్ అహమ్మద్ అధ్యక్షతన పంపిణీ చేశారు. శ్రీనివాసరావు తన తండ్రి దివంగత ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి గడ్డిపర్తి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం పుస్తకాలను అందచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గెల్లెపోగు రాజారావు మాదిగ, ఎంఎస్పి రెంటచింతల అధ్యక్షులు తాళ్లూరి మరియ బాబు మాదిగ, పాఠశాల ఉపాధ్యాయులు సుభాషిణి,భాస్కర్. జానీ, మాధవరావు, నిరోషా, రాంప్రసాద్, ఆంజనేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సర్ణనంది ఎక్సలెన్స్ అవార్డ్సుకు ఎంపికైన దివ్వెల

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



సత్తెనపల్లి పట్టణానికి చెందిన న్యాయవాది, టిడిపి నాయకులు, ఆర్య వైశ్య సంఘ నాయకులు సేవారత్న అవార్డు గ్రహీత దివ్వెల శ్రీనివాసరావు హైదరాబాద్ కు చెందిన విశ్వజనని పౌండేషన్ సంస్థ వారు ప్రకటించిన స్వర? నంది ఎక్సలెన్స్ అవార్డు కు ఎంపికయ్యారు. ఈ అవార్డు ఈ నెల 4వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం విజయవాడ లోని ఆలపాటి రామారావు, అనుముల లక్ష్మణరావు ఫంక్షన్ హాల్లో జరిగే ప్రముఖుల చేతులమీదగా అందుకోంటారు. దివ్వెల శ్రీనివాసరావు చేస్తున్న భరతమాత అన్నప్రసాద వితరణ సేవలు మరియు సమాజ సేవలు గుర్తింపుగా నిర్వాహకులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా దివ్వెల కు పలువురు న్యాయవాదులు, ఆర్య వైశ్య సంఘ నాయకులు కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు.

నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి జడ్‌పి నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి జడ్.పి నిధులు కేటాయించి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపిడిఓ టి.వి.కృష్ణకుమారి, జడ్.పి సిఇఓను కోరారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిఎంఏజీవై సమీక్ష సమావేశానికి శుక్రవారం జిల్లా పరిషత్ సిఇఓ జ్యోతిబసు హాజరయ్యారు. సమావేశం అనంతరం ఆయన నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద బాబు, ఎంపిడిఓ కుమారి, జ్యోతి బసును మర్యాద పూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నరసరావుపేట మండల అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, జి. సురేష్, అధికారులు పాల్గొన్నారు.

గోవిందు తిరపతయ్యకు నివాళి

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని గుడిపాడు వైసిపి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు గోవిందు మీరయ్య తండ్రి తిరపతయ్య శుక్రవారం మృతి చెందిరు. మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సంతాపం తెలిపారు. పలువురు నాయకులు గోవిందు తిరపతయ్య భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వైసిపి మండల పార్టీ అధ్యక్షులు వేలది అప్పారావు, క్రోసూరు ప్రజా పరిషత్ అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి కోటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గార్లపాటి దాసు, లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ ఎక్కిరాల మురళి, వైసిపి రాష్ట్ర సెక్రటరీ చిలక పెదబాబు. క్రోసూరు సొసైటీ మాజీ అధ్యక్షులు దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీఠ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి టిడిపి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణం లోని అంజు మాన్ కాంప్లెక్స్ లో శుక్రవారం నూతన భవన నిర్మణానికి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి హయాంలో నిర్లక్ష్యానికి గురైన అంజుమాన్ కాంప్లెక్స్ ను కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే నూతన కమిటీ నియమించి పనులు వేగవంతం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 30 షాపుల నిర్మాణం పూర్తి కాగా 28 షాపులకు స్లాబ్ వేయగా మిగిలిన స్థలంలో 14 షాపుల నిర్మణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మార్చి నాటికి పూర్తి చేసి పూర్తి స్థాయిలో లబ్ధిదారులకి అందేలా క అషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రైతులకు వారసత్వంగా వచ్చిన భూమి రాజా ముద్ర అనేది శాశ్వతం అని పార్టీ లు, ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ రాజా ముద్ర అనేది శాశ్వతం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రం లోని కొండేపాడు గ్రామంలో రూ.13 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్ర మంలో పాల్గొని అనంతరం రైతులకు, భూ యజమానులకు క్యూ ఆర్ కోడ్ తో ముద్రించబడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసే పట్టాదారు పాస్ పుస్తకంపై రాజకీయాలకు సంబం ధించిన ఎటువంటి ముద్రలు మరియు చిత్రాలు ఉండవు, రాష్ట్ర ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉంటుంది అన్నారు. పాస్ పుస్తకం రైతు చేతికి వెళ్ళాక ఎటువంటి తప్పులు ఉండకుండా ఉండేలా ముందస్తుగానే ప్రభుత్వ సూచన మేరకు యంత్రాంగం ఈ చర్యలు చేపట్టింది అన్నారు. ఇంకా తప్పులు ఏమైనా ఉంటే వెంటనే అర్జీ పెట్టుకొని సరి చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న భుహక్కు భూ రక్ష పథకం పేరుతో భూములను రీసర్వే చేసింది. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతుల భూములకు సంబంధించి భూ హక్కు పత్రం పేరుతో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రాన్ని పట్టాదారు పాసుపుస్తకం పై ముద్రించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత, ఆర్ ఐ దినకర్, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కాసు పెంట రెడ్డి, పాత మల్లయ పాలెం సొసైటీ అధ్యక్షులు కుర్రి సుబ్బారెడ్డి, రాష్ట్ర రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీపీ దాసరి అన్నమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు శివరామ్ ప్రసాద్, కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, రైతులు, పాల్గొన్నారు.



రైతులకు రాజా ముద్రతో కూడిన పాస్ బుక్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

ప్రజాశక్తి - తెనాలి

భూముల రీ సర్వే ప్రక్రియ శుక్రవారం రూరల్ గ్రామం కొలకలూరులో ప్రారంబమైంది. సర్వే అసిస్టెంట్ గోపి, వీఆర్వో నాగరాజు భూముల సర్వే ప్రారంభిం చారు. భూముల రీ సర్వే ప్రక్రియపై తహశీల్దార్ కె.వి.గోపాలక కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ భూములకు సంబంధించి జరిగే సర్వేకు రైతులంతా అదేవిధంగా సర్వే నోటీసు అందిన వెంటనే రైతు తన భూమిని సర్వే బృందానికి చూపిం చాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని వెనిగండ్ల జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును మరియు విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల యొక్క ప్రగతికి సంబంధించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం నంబూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో మూడు నుండి పదవ తరగతి వరకు గల అన్ని క్లాసులను పరిశీలించి ప్రతి తరగతిలోనూ విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించారు. తరగతి గదుల యొక్క పాఠశాల ఆవరణ యొక్క పరిశుభ్రతను పరిశీలించి ప్రధానోపాధ్యాయునికి మరియు ఇతర ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుపతిరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి - కొల్లిపర

మారకద్రవ్యాలు లేని సమాజం కోసం విద్యార్థి చేసి ఉంటే పోరాడాలని కొల్లిపర ఎస్సై ఎన్ సి ప్రసాద్ అన్నారు శుక్రవారం మండలం తూములూరు జిల్లా పరిషత్ సొంత పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు ఈ సందరరేగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంతమంది విద్యార్థులు మార్కద్రవ్యాలకు ఆకర్షితులై తమ భవిష్యత్తును ప్రమాదంలో నెట్టుకుంటున్నారు కావున అటువంటి విద్యార్థుల మార్పు కోసం ప్రభుత్వము సంకల్పం కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత డ్రగ్స్ లేని సమాజానికి దారి చూపుతామని ప్రమాణం చేయించారు పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఏబీ బర్ధన్‌కు నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

సంక్షోభిత సంకీర్ణ రాజకీయాల శకంలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీని సమర్థవంతంగా నడిపించిన మహానేత ఏబీ బర్ధన్ అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏబీ బర్ధన్ వర్ధంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ, క్లిష్ట రాజకీయ పరిస్థితుల్లో పార్టీని దిశానిర్దేశం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడిన నేతగా బర్ధన్‌ను కొనియాడారు. 1940లో నాగపూర్ విశ్వవిద్యాలయంలో ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్‌లో చేరిన బర్ధన్, అదే విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, బాపనపల్లి వెంకటేశ్వరరావు, గుర్రంకొండ సత్యానందం, పంతగాని మరియదాసు, పొదిలి మరియదాసు, బాపనపల్లి కోటేశ్వరరావు, తాడిబోయిన నరేంద్ర తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఎన్టీఆర్ సేవా రత్న అవార్డును అందుకున్న మేకల

ప్రజాశక్తి - మంగళగిరి

గత నెల 30 వ తేదీ హైదరాబాదులోని "త్రివేణి సంగమం కల్చరల్ అకాడమీ" వారు ఆంధ్రప్రదేశ్ ..తెలంగాణ రాష్ట్రాలలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న కొంతమంది సంఘ సేవకు, ప్రముఖులను ఎంపిక చేసి హైదరాబాదులోని చిక్కడపల్లి లో ఉన్న "సిటీ కల్చరల్ సెంటర్" లో ఎన్టీఆర్ 'సేవారత్న" అవార్డులను బహుకరించారు. మంగళగిరి కి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ మేకల మోహన్ రావుకు ఈ అవార్డు దక్కింది. ఈ మేరకు శుక్రవారం మోహన్ రవు తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా చేస్తున్న విద్యా..సామాజిక సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డునకు ఎంపిక చేసినట్లుగా తెలిపారు ప్రముఖ తెలుగు సినిమా దర్శకులు శ్రీ రేలంగి నరసింహారావు చేతుల మీదుగా ఎన్టీఆర్ సేవారత్న అవార్డును గత నెల డిసెంబర్ 30వ తేదీన అందజేసినట్లుగా తెలిపారు. ఈ అవార్డుకు ఎంపిక చేసిన "త్రివేణి సంగమం కల్చరల్ అకాడమీ" వారికి ..ఈ అవార్డును నాకు బహూకరించిన ప్రముఖ తెలుగు సినిమా దర్శకులు రేలంగి నరసింహారావుకి సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలియజేసినట్లుగా తెలిపారు. పట్నంలోని ప్రముఖులు అభినందనలు తెలియజేయడం జరిగింది.



ఎన్టీఆర్ సేవ రత్న అవార్డును అందుకున్న మేకల మోహన్ రావు

నువ్వు పంటలో సమగ్ర యాజమాన్యంపై శిక్షణ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఏరువాక కేంద్రం గుంటూరు వారి అధ్వర్యంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా గొల్లపాలెంలో నువ్వు పంటలో సమగ్ర యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి జె. వాసంతి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏరువాక కేంద్రం, సమన్వయ కర్త డాక్టర్ ఎ.మనోజ్ మాట్లాడుతూ రైతులందరూ ఒకే పంట పండించడం వలన సరైన గిట్టుబాటు ధర పొందుకోలేకపోతున్నారని మరియు సాగు ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యమ్నాయ పంటగా నువ్వులలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా రైతులకు జీవన ఎరువులు వినియోగం పై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి. మిల్కియా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- తాడేపల్లి

యుటిఎఫ్ ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆవిష్కరించారు. డైరీ తో పాటు జీవో పుస్తకం పుస్తకం, వాల్ క్యాలెండర్, పాడ్ స్టిక్కర్ లు ఆవిష్కరించారు. ఈ సందరరేగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతి రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని వ అద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పదో తరగతి విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమన్వయంతో విద్యాశాఖ అధికారులు ఆశించిన స్థాయికి ఫలితాలు సాధించేలా క అషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎస్.కె అన్వర్, డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, కె.రాంబాబు, యోగానంద్, ధూళిపాళ్ల పద్మజ, నాగశేషులు, అప్పారావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎంఈఓ 1 రమేష్, ఎంఈఓ 2 జాకబ్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు రత్న కుమార్, ప్రధాన కార్యదర్శి పాణి రెడ్డి, మహిళా కార్యదర్శి కల్పన, జిల్లా కార్యదర్శి అనురాధ, యూటీఎఫ్ మండల బాధ్యులు, విద్యా వనరుల కేంద్రం అధికారులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న కమిషనర్

ఫైకస్ పార్క్ పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి

పట్టణ సుందరీకరణలో భాగంగా స్థానిక వివిఎస్సార్ అండ్ ఎన్ వి ఆర్ కళాశాల రోడ్డులో ఫైకస్ పార్క్ నిర్మాణ పనులను కమిషనర్ జె.రామ అప్పలనాయుడు శుక్రవారం పరిశీలించారు. పార్కులో మొక్కల ఏర్పాటుకు సంబంధించి మట్టి తరలింపు, మొక్కలు నాటడం, సందర్శకులు వేచి ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న బల్లలు తదితర పనులపై అధికారులతో సమీక్షించారు. డిఇ శ్రీనివాసరావు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేసి, పార్కును ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిబ్బందిని ఆదేశించినట్లు చెప్పారు. ఆయన వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - పెదనందిపాడు

అభ జిల్లా వనరుల కేంద్రం, గుంటూరు వారి తరపున ప్రక అతి వ్యవసాయం పై పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమం నాగులపాడు రైతు సేవ కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం , ప్రక అతి వ్యవసాయం అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సత్య నారాయణ గుంటూరు డివిజన్ నుండి వరప్రసాద్ పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మల్లికార్జున రావు, రైతు సోదరులు పాల్గొన్నారు.

బాధిడికి ఎల్‌ఓసి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో ఎల్ ఓ సి చెక్కును టిడిపి నాయకులు అందజేశారు. పెదవడ్లపూడి గ్రామానికి చెందిన తాత సుధా పద్మ శ్రీ కి ఎల్ ఓ సి రూ 1,75,000 వేల రూపాయల చెక్కును, టిడిపి నాయకులు అందజేశారు. ఎల్ ఓ సి చెక్కు అందుకున్న లబ్ధిదారులు మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. చెక్కు అందజేసిన వారిలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టిబమ్మ వెంకటేశ్వరావు, కనపాల సాగర్, కంచర్ల బద్రి, జాలాది సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకాని లోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో శనివారం ఆరుద్రోత్సవము జరుగునని, స్వామివారికి ప్రత్యేక అభిషేకములు జరుగునని ఈ ఉత్సవాల నిర్వహణ వల్ల ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లు తారని దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకులు పుత్తూరు లక్ష్మీనారాయణ వరప్రసాద్ తెలిపారు. ఆరుద్రోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగునని భక్తులందరూ ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ కోరారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తెనాలి డిప్యూటీ డిఈఓ జి.శాంత కుమారి, తాడేపల్లి ఎంఈఓ డి.నాగేశ్వరావులకు యుటిఎఫ్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాలెండర్ను వారికి అందజేశారు. డిఇఓ శాంతకుమారి మాటాడుతూ పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ఎప్పటినుంచే ఖనసాగించాలని కోరారు. తాడేపల్లి యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కే వెంకటేశ్వరరావు, సత్య శివ నాగేశ్వరరావు .యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.ఆంజనేయులు, సీనియర్ నాయకులు షేక్ అన్వర్, ధన రాజారావు పాల్గొన్నారు.

వర్సిటీలోని దినసరి వేతన ఉద్యోగులకు

పిఎఫ్ జమ చేయాలని న్యాయస్థానం ఆదేశాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఏఎన్యులో విధులు నిర్వహిస్తున్న దినసరి వేతన ఉద్యోగులకు సిఎఫ్ బకాయిలు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు 2019లు దినసరి వేతన ఉద్యోగుల తరుపున ఉద్యోగ సంఘం కార్యదర్శి వేసిన పిటిషన్‌ను గతేడాది జూలైలో తీర్పును వెల్లడించింది. ఈ తీర్పుపై వర్సిటీ నిమ్మకుండడంతో గుంటూరు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులు వర్సిటీకి వచ్చి నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. వర్సిటీలో 1992 జనవరి నుంచి దినసరి వేతన ఉద్యోగులుగా పనిచేస్తున్న సుమారు 412 మందికి మే 2017 వరకు వర్సిటీ పిఎఫ్ చెల్లించలేదు. దీనిపై ఆల్ యూనివర్సిటీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఛీఫ్ సెక్రటరి కె. భాను ప్రసాద్ వర్సిటీ పిఎఫ్ చెల్లించేలా ఆదేశించాలని 2019లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పలు వాయిదాల అనంతరం 2025 ఆగష్టులో న్యాయస్థానం తీర్పును వెల్లడించింది. ఈ తీర్పుపై వర్సిటీ అధికారులు రిట్ వేసేందుకు ప్రయత్నాలు చేయగా న్యాయస్థానం ఉద్యోగుల పక్షాన నిలిచి వారికి రావల్సిన బకాయిల్లో 50శాతం చెల్లించిన తరువాతే తదువరి రిట్‌కు అవకాశం ఉంటుందని ఆదేశించడంతో వర్సిటీ అధికారులు అయోమయంలో వడ్డారు. 1992 నుంచి దినసరివేతన ఉద్యోగులుగా ఉన్న వారిలో కొందరు ఉద్యోగ విరమణ చేయగా మరికొందరు పదోన్నతులతో టైం స్కేల్ కేటగిరిలోకి వెళ్లారు. దీంతో ప్రస్తుతం 350 మంది వరకు దినసరి వేతన ఉద్యోగులు ఉన్నట్లు తెలిసింది. వర్సిటీ 50 శాతం పిఎఫ్ బకాయిలు చెల్లిస్తే ఒక్కో ఉద్యోగికి రూ.1లక్షకు పైగా పిఎఫ్ నిధులు అందనున్నాయి. గతేడాది ఆగస్ట్ నుంచి వర్సిటీ ఎటువంటి చెల్లింపులు చేయకపోవడంతో గుంటూరు పిఎఫ్ కార్యాలయ అధికారులు వర్సిటీకి వచ్చి వర్సిటీ లావాదేవీలు నిర్వహిస్తున్న బ్యాంకులను సంప్రదించి అకౌంట్లను ఫ్రీజ్ చేయాలని లేఖలు అందించినట్లు సమాచారం. ఈక్రమంలో దూరవిద్య కేంద్రం అకౌంట్ ఫ్రీజ్ అయినట్లు తెలిసింది.



గెలుపొందిన జట్టుతో వీసీ, కోచ్‌లు

విజ్ఞాన్స్ మహోత్సవ్ క్రికెట్ ఛాంపియన్‌షిప్

విజేతగా తిరుపతి ఎంబియు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 19వ ఎడిషన్ విజ్ఞాన్స్ మహోత్సవ్ -2కే26లో భాగంగా జరిగిన జాతీయస్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్‌లో తిరుపతికి చెందిన మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబీయూ) జట్టు విజేతగా నిలిచింది. విజ్ఞాన్ యూనివర్సిటీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా వర్సిటీ వీసీ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం ఆయన టాస్ వేసి ఫైనల్ మ్యాచ్‌ను అధికారికంగా ప్రారంభించారు. విజయవాడ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీతో తలపడిన మోహన్‌బాబు యూనివర్సిటీ జట్టు ఉత్కంఠభరితమైన పోరులో 6 పరుగుల తేడాతో విజయం సాధించి చాంపియన్స్‌గా నిలిచింది. మూడో స్థానానికి జరిగిన పోటీలో కళ్లం హరనాథ్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలపై కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీ 27 పరుగుల తేడాతో విజయం సాధించి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.విజేతలకు ఫిబ్రవరి 7న జరిగే విజ్ఞాన్స్ మహోత్సవ్ ముగింపు వేడుకల్లో ప్రశంసాపత్రాలు, మెడల్స్‌తోపాటు నగదు బహుమతులు అందజేయనున్నారు.



ఆహ్వానపత్రం ఆవిష్కరిస్తున్న ఈ.వి.నారాయణ, ట్రస్ట్ సభ్యులు

రేపు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్కాలర్‌షిప్‌ల ప్రదానోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 4న పెదకాకాని మండలం, వెనిండ్ల గ్రామశివారులోని కౌండిన్య ఐఎఎస్ అకాడమీలో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేయనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఈ.వి.నారాయణ తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయాన మాట్లాడుతూ 500 మంది పేద విద్యార్థులకు రూ.20 లక్షలు స్కాలర్‌షిప్‌ల పంపిణీ జరుగుతుందన్నారు. స్కాలర్ షిప్‌ల ప్రదానోత్సవ కార్యక్రమానికి కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాజ్యసభ సభ్యులు పాకా వెంకటసత్యనారాయణ, రాష్ట్ర రెవిన్యూ, స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్ మంత్రి అనగాని సత్యప్రసాద్, పొన్నూరు ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, కన్నా లక్ష్మీనారాయణ పాల్గొంటారన్నారు. 2005లో ముగ్గురితో కలిసి, ఒక లక్ష రూపాయలు బ్యాంకులో ఫిక్స్‌డు డిపాజిట్ చేసి, దాని నుంచి వచ్చే వడ్డీని కుల మతాలకతీతంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఏడాదిన్నరలో శంకర్ విలాస్ బ్రిడ్జిని పూర్తి చేస్తాం

పనుల పురోగతిని పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో నిర్మితమవుతున్న శంకర్ విల్లాస్ బ్రిడ్జ్ పనులు నిర్ణీత కాలవ్యవధిలోనే పూర్తవుతాయని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వద్ద శంకర్ విలాస్ బ్రిడ్జి పనుల పురోగతిని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మీడియాతో మాట్లాడుతూ రెండు వైపుల 11 పిల్లర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని ప్రభుత్వ ఆస్పత్రి వైపు 9 పిల్లర్ల పని దాదాపు పూర్తయిందన్నారు. అరండల్‌పేట వైపు ఐదు పిల్లర్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రతి నెలా ఈ పనులను పురోగతిని సమీక్షిస్తున్నామని తెలిపారు. అవసరమైన సాంకేతిక క్లియరెన్సులు ఇప్పటికే పొందామని, సౌత్ సెంట్రల్ రైల్వే నుంచి మరో రెండు మూడు రోజుల్లో తుది అనుమతి రానుందని చెప్పారు. అన్ని అనుమతులు వచ్చిన తరువాత 15 రోజుల వ్యవధిలో భారీ క్రేన్లు వచ్చి ట్రాక్ పై ఉన్న కట్టడాన్ని తొలగిస్తారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పిల్లర్ల వద్ద ఉన్న కొద్ది షాపుల విషయంలో ఇప్పటికే మేయర్, కమిషనర్ చర్చలు జరిపారని, మిగిలిన వారితో తాను కూడా మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ల్యాండ్ అక్విజిషన్ కారణంగా పనులు ఆగే పరిస్థితి లేదని, ఇంకా రెండు నెలల్లో అన్ని అంశాలు క్లియర్ అవుతాయని స్పష్టం చేశారు. ఇది అసలు రూ.100 కోట్ల ప్రాజెక్ట్ అని, ఎస్కలేషన్, ల్యాండ్ అక్విజిషన్, కంపెన్సేషన్ కలిపి మొత్తం వ్యయం సుమారు రూ.160 కోట్ల వరకు ఉంటుందని వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఖర్చులు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులుగానే పరిగణించాలని తెలిపారు. రైల్వే అనుమతులు లేకుండా పనులు జరిగాయన్న ఆరోపణల్లో వాస్తవం లేదని, రైల్వే అధికారులతో అనేక సమావేశాలు నిర్వహించి అన్ని అనుమతులు పొందామని చెప్పారు. రైల్వే బోర్డు సమావేశం జనవరి 10 లేదా 14న జరగనుందని, ఆ తర్వాత చిన్నచిన్న భూసంబంధ సమస్యలు కూడా పూర్తిగా క్లియర్ అవుతాయని తెలిపారు. అండర్‌పాస్ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని యూ షేప్‌లో పిల్లర్లతో ప్రత్యేక డిజైన్ రూపొందించామని, భవిష్యత్తులో అండర్‌పాస్‌కు అవకాశం ఉండేలా 60 అడుగుల గ్యాప్ ఉంచామని వివరించారు. బ్రిడ్జి నిర్మాణ పనులను గత ఏడాది జులై 27న ప్రారంభించామని 2027 జులై కల్లా పనులు పూర్తి చేసి బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులో తెస్తామన్నారు. ప్రజలు కొంత సహనం, నమ్మకంతో సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేలు మొహమ్మద్ నశీర్ అహ్మద్, గల్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని), జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి అధ్యక్షులు తిరుపతిరావు, జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు, ఈఈ సుందర రామిరెడ్డి, సిటీ ప్లానర్ రాంబాబు, ఆర్‌అండ్‌బి ఈఈ విశ్వనాథరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సారస్ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) వేదికను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జనవరి 6వ నుండి 18వ తేదీ వరకు గుంటూరులోని, నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శనశాలల ఏర్పాటుకు ముమ్మరంగా పనులు జరుగుతున్నట్లు తెలిపారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్‌షీట్‌లు, వెదురు, లోహ, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, గాజు ఉత్పత్తుల ప్రదర్శనశాలలు., సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాల శాలలు, వెల్కమ్ లాంజ్, కంట్రోల్ రూమ్, సాంస్కృతిక ప్రదర్శన వేదిక, చిల్డ్రన్ పార్క్ తదితర ప్రదేశాలను తనిఖీ చేశారు. సారస్‌ను సందర్శించే ప్రతి ఒక్కరూ ఆనందంగా, సంతోషంగా, సంతృప్తితో తిరిగి వెళ్ళే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మూడు వందల ప్రదర్శన శాలల ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 150 స్టాల్‌లు ఇతర రాష్ట్రాల నుండి ఏర్పాటు చేస్తుండగా, రాష్ట్రం నుండి 150 స్టాల్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత ప్రవేశం, పార్కింగ్ సదుపాయం ఉందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. భారత దేశ విభిన్న ఆహార పదార్థాల ఘుమ ఘుమలకు సిద్ధం అవుతుందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు, జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయలక్ష్మి, డిఆర్‌డిఏ సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్, డి.పి.యం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వేదిక వద్ద ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుల పనితీరు పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



జిల్లా పోలీస్ శాఖకు ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం ఎంతో కీలకమైందని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. ఆర్మ్‌డ్ రిజర్వు విభాగం పోలీసులు పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం పరేడ్ నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్‌పి హనుమంతు పర్యవేక్షణలో, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పరేడ్ కమాండర్‌గా పోలీస్ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది తరపున పరేడ్ కమాండర్ చే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ నిర్వహణ తీరును పరిశీలించిన ఎస్‌పి పోలీసు సిబ్బంది యూనిఫాం ధరించిన విధానం, శారీరక ఫిట్‌నెస్, క్రమశిక్షణ, పరేడ్‌లో పాల్గొన్న విధానం తదితర అంశాలను పరిశీలించారు. పరేడ్‌కు హాజరైన పోలీస్ సిబ్బందికి వీవీఐపీ, వీఐపీల భద్రత, వీవీఐపీ , వీఐపీ గార్డులు, భద్రతా తనిఖీలు, ఖైదీ ఎస్కార్ట్ విధులు, కోర్ట్ డ్యూటీలు, ఇతర గార్డు విధులు నిర్వహించే సమయంలో పాటించవలసిన శాఖాపరమైన నియమాలు, భద్రతా ప్రమాణాలు, అప్రమత్తత చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ యూనిఫాం సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపును కలిగి ఉందని, యూనిఫాం సర్వీస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, మర్యాదతో, బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలు పోలీస్‌ను గమనిస్తుంటారని, అనుకరిస్తుంటారని గుర్తించి ప్రతి పోలీస్ సిబ్బంది శాఖా నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రాష్ట్ర రాజధాని ప్రాంతం ఉండటం వల్ల శాంతి భద్రతల పరిరక్షణ అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశమని తెలిపారు. అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, హైకోర్టులో పనులు, వివిధ రాష్ట్ర ప్రధాన కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన కార్యక్రమాల దృష్ట్యా వీవీఐపీ, వీఐపీల రాకపోకలు అధికంగా ఉండటంతో వారి భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా, పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం నిర్వర్తించే విధులు సాధారణంగా బయటకు కనిపించకపోయినా అవి ఎంతో విలువైనవి తెలిపారు. ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం వారు సమర్థవంతంగా విధులు నిర్వహించడం వల్లే విఐపిల పర్యటనలు సక్రమంగా జరుగుతున్నాయన్నారు. రిజర్వు ఇన్‌స్పెక్టర్లు సురేష్, శివరామ కృష్ణ, శ్రీహరి రెడ్డి, శ్రీనివాసరావు, రామకృష్ణ పాల్గొన్నారు.